# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం 01 డిసెంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm


# ఐసీసీ చైర్మన్‌గా జైషా బాధ్యతలు

రెండేళ్ల పాటు పదవీలో కొనసాగింపు

భారత్ నుంచి బాధ్యతలు చేపట్టిన రెండో వ్యక్తి ..

న్యూఢిల్లీ : ఐసీసీ కొత్త చైర్మన్‌గా ఏక గ్రీవంగా ఎన్నికైన జై షా నేడు బాధ్యతలు స్వీకరించారు. భారత్ నుంచి ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐదో వ్యక్తి ఆయన కావడం విశేషం. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఐసీసీ చైర్మన్‌గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా(36) గుర్తింపు దక్కించుకున్నారు. చివరగా భారత్ నుంచి శశాంక్ మనోహర్ 201520 మధ్య ఈ పదవిలో ఉన్నారు.



## హామీలు అమలు చేయకుండా

# విజయోత్సవాలేంటి?

బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ పరిపాలన

అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి కాంగ్రెస్..

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్: ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని కేంద్రమంత్రి కిషన్



రెడ్డి విమర్శించారు. హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు చేసుకోవడం ఏంటి? అని ప్రశ్నించారు. బీజేపీ ఛార్జ్ సీట్ పేరిట ఈనెల 6 వరకు ప్రత్యేక కార్యక్రమాలను పార్టీ చేపడుతున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలకు విరుద్ధంగా గతంలో బీఆర్ఎస్ పాలన జరిగిందన్నారు. కుటుంబ పాలన, అహంకార పూరితంగా కేసీఆర్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ పరిపాలన కూడా కొనసాగుతోందని దుయ్యబట్టారు. అబద్ధాల హామీలను ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారన్నారు. ప్రజాపాలనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.

## ఏడో గ్యారంటీ ప్రజాపాలన

# అటకెక్కింది

విజయోత్సవాలు నిర్వహిస్తూ.. ఈ ఎన్ కౌంటర్ ఏందీ?

బూటకపు ఎన్‌కౌంటర్లు అశాంతి రేపుతున్నాయి

మాజీమంత్రి హరీశ్ రావు

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో అరెస్టులు, ఆంక్షలు, బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు అశాంతి రేపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది విజయోత్సవాలను నిర్వహిస్తుంటే ఈ పద్ధతి ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.



అన్ని వర్గాలను మోసగించి 6 గ్యారంటీలను అటకెక్కించారనని మండిపడ్డారు. ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొట్టి.. దానికి తూట్లు పొడిచారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# నేను పారిపోలేదు

హైదరాబాద్ లోని డెన్ లో ఉన్నా

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ



హైదరాబాద్ : నేను పారిపోలేదు..హైదరాబాద్‌లోని డెన్‌లో ఉన్నా అని ఓ చానల్ కు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ తెలిపారు. నాపై 5 కేసులు పెట్టడం వెనుక కుట్ర ఉందన్నారు. నా రిప్లయ్‌పై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానని తెలిపారు. అరెస్ట్ చేస్తారనే ముందస్తు బెయిల్ పిటిషన్ వేశానని వెల్లడించారు. అభిప్రాయాలు తెలుసుకునేందుకే ట్వీట్లు పెట్టానా ట్వీట్ల వెనుక రాజకీయ దురుద్దేశం లేదని ఆర్జీవీ తెలిపారు.

# ఎప్పుడో లగచర్లలో భూములు గుర్తించాం



ఇప్పుడు కొత్తగా తీసుకోవాల్సిన అవసరం ఏముంది?

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ : ప్రజా విజయోత్సవాలను కాంగ్రెస్ పార్టీ సంబరాలుగా జరుపుకొంటున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పరిశ్రమల కోసం లగచర్లలో ఎప్పుడో భూములు గుర్తించామన్న ఆయన... ఇప్పుడు అక్కడ కొత్తగా భూములు తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పేద గిరిజనులను బెదిరించి భూములు ఏదో రకంగా లాక్కోవాలని ప్రభుత్వం చూస్తోందని నిరంజన్ విమర్శించారు. పాలమూరులో ఇప్పుడు వలసలు లేవ్న నిరంజన్ ... మళ్లీ ఆ పరిస్థితి తీసుకురావద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రాష్ట్రంలో 565 మంది రైతులు మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు

# టీమిండియా కెప్టెన్ రోహిత్ కుమారుడి పేరు ఇదే

స్పోర్ట్స్ : టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే ఆయన అభిమానులకు తీపి కబురు అందించింది. ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చిన ఆమె.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తమ చిన్నారి పేరును వెల్లడించింది. తమ రెండో బిడ్డకు 'అహాన్' అని నామకరణం చేసినట్లు తెలుస్తోంది. డిసెంబరులో క్రిస్మస్ వేడుకల సందర్భంగా.. అదే స్టైల్లో కుమారుడి పేరును రితికా వెల్లడించింది. నాలుగు క్రిస్మస్ బొమ్మలపై తమ పేర్లతో పాటు చిన్నారి పేరు కూడా రాసి ఉన్న ఫొటోను షేర్ చేసింది. రితికా పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




# డ్రగ్స్ విక్రేత అరెస్ట్

50 లక్షల విలువైన మెఫడ్రోన్ డ్రగ్ స్వాధీనం

పరారీలో ఏడుగురు

హైదరాబాద్ : మేడ్చల్ సమీపంలో అక్రమంగా డ్రగ్స్ తయారుచేసి విక్రయించడానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అల్లు సత్యనారాయణ నగరంలోని కుత్బుల్లాపూర్ నివాసం ఉంటూ. ఓ రసాయన కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మెఫిడ్రోన్ , ఎఫిడ్రిన్ డ్రగ్ తయారు చేస్తున్నాడు. దీన్ని యాదాద్రి జిల్లాలో తెలిసిన వారికి సరఫరా చేసే క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 50 లక్షల విలువ చేసే నిషేదిత మెఫడ్రోన్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. మరో ఏడుగురు ముఠా సభ్యులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఈవీఎం హ్యాక్ చేయగలనన్నాడు.. బుక్కాయ్యాడు!

ఒకరిపై కేసు

న్యూఢిల్లీ : ఈవీఎంలను హ్యాక్ చేయగలనని పేర్కొన్న ఓ వ్యక్తిపై ముంబయిలో పోలీసు కేసు నమోదు అయ్యింది. మెషీన్ ఫ్రీక్వెన్సీలను వేరు చేయడం ద్వారా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయగలనంటూ సోషల్ మీడియాలో అతడు చెప్పడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. అవి తప్పుడు, నిరాధారమైన వాదనలని స్పష్టం చేసింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం.. అతడిని సయ్యద్ షుజాగా గుర్తించింది. ఇతడిపై మహారాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబయి పోలీసులు నవంబర్ 30న కేసు నమోదు చేశారు. ఈవీఎం ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది.

